జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ | శనివారం 5 సెప్టెంబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 216 | పేజీలు : 8 వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com



- ఒక్కొక్కరికి రూ.82,500 బాకీ -మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల
- మోర్తాడ్ వేదికగా రేవంత్--భట్టి హామీల వీడియోలతో బట్టబయలు చేసిన ఎమ్మెల్యే వేముల
- పింఛన్‌దారులకు రూ.66 వేల బకాయి.. తులం బంగారం హామీ ఏమైందని ప్రశ్న
- బాల్కొండలో 5 వేల మంది ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్
- కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లను తక్షణమే పునరుద్ధరించాలని ప్రభుత్వానికి సూచన
- ఇందిరమ్మ ఇళ్లకు లక్కీ డ్రా.. కాంగ్రెస్ నేతలను 'బాకీ కార్డులతో' నిలదీయాలని పిలుపు





## కాంగ్రెస్ గ్యారెంటీల పేరుతో

# మహిళలకు మోసం

**ప్రజాజ్యోతి, మోర్తాడ్, సెప్టెంబర్ 4:**

ఆరు గ్యారెంటీల పేరుతో మహిళలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, నిరుద్యోగులను మోసం చేసిందని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. మోర్తాడ్ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన భారీ మహిళా సదస్సు, వంటావార్పు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన హామీల వీడియో క్లిప్పింగులను భారీ ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రదర్శిస్తూ, వాటి అమలుపై ప్రజల సమక్షంలో ప్రశ్నలు సంధించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.2,500 చొప్పున ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని వేముల తెలిపారు. ఆ హామీ ఇప్పటివరకు అమలు కాలేదని ఆయన ఆరోపించారు. తన లెక్కల ప్రకారం ఇప్పటివరకు ప్రతి మహిళకు రూ.82,500 చొప్పున ప్రభుత్వం బకాయి పడిందని పేర్కొన్నారు. అలాగే ప్రతి కుటుంబానికి రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని ఇచ్చిన హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆయన ఆరోపించారు.

**పింఛన్‌దారులకు రూ.66 వేల బకాయి:**

వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికుల పింఛన్‌ను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని వేముల తెలిపారు. ఆ హామీ మేరకు పింఛన్ పెంచలేదని ఆయన విమర్శించారు. పెంచాల్సిన రూ.2 వేల చొప్పున ఇప్పటివరకు ప్రతి పింఛన్‌దారునికి సుమారు రూ.66 వేల బకాయి ఉందని వేముల ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ ఇస్తామన్న హామీని - మిగతా 2లో

# చివరి ఆయకట్టుకు నీరెక్కడ?

- అలీసాగర్ నీటిని వెంటనే విడుదల చేయాలి..
- 48 గంటల్లో నిర్ణయం తీసుకోకుంటే రైతులతో కలిసి ఉద్యమం.
- రైతు పంటను కాపాడాల్సిందే.. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్‌రెడ్డి



# రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి

- మల్లికార్జున్ ఖర్గే ని అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- కుల వివక్షకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాడుతోంది
- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్





## గుత్పా, అలీసాగర్ ఆయకట్టుకు సాగునీటి

# విడుదలకు అనుమతి

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పలించిన ఎమ్మెల్యేల ఫోన్ సంభాషణ
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఫోన్ లో సంభాషించిన ఎమ్మెల్యే లు
- నీటి విడుదలకు అనుమతి..అధికారులకు ఆదేశం
- హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా రైతులు


**నిజామాబాదు రూరల్ ప్రజా జ్యోతి 4**

నిజామాబాద్ జిల్లాలోని గుత్పా, అలీసాగర్ ఎత్తిపోతల పథకాల కింద ఉన్న ఆయకట్టు రైతులకు ఖరీఫ్ సీజన్‌లో సాగునీరు అందించేందుకు నీటి పారుదల శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి చొరవతో నిజాంసాగర్ నుంచి గుత్పా, అలీసాగర్ లిఫ్ట్‌లకు నీటిని విడుదల చేసేందుకు శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం నిజామాబాద్ జిల్లాలో ప్రధానంగా వరి పంట సాగవుతుండగా, పంటలు కీలకమైన పొట్టదశలో ఉన్న నేపథ్యంలో సాగునీటి అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, - మిగతా 2లో

# ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల దోపిడి

- అర్హత లేని టీచర్లతో రేకుల షెడ్లలో బోధన
- ప్రచారం కార్పొరేట్ స్థాయి.. బోధన అరకొర
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

**నస్రుల్లాబాద్,ప్రజాజ్యోతి సెప్టెంబర్ 04:** కామారెడ్డ జిల్లా నస్రుల్లాబాద్ మండలంలో పలు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడికి యధేచ్ఛగా పాల్పడుతున్నారనే ఆరోపణలున్నాయి. కొన్ని పాఠశాలలు విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి ప్రవర్తిస్తున్నా.., పర్యవేక్షణ కరువుతో వారికి అడ్డు - మిగతా 2లో



# కాంగ్రెస్ గ్యారెంటీల పేరుతో మహిళలకు మోసం

-మొదటిపేజీ తరువాయి

**కూడా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.**

**తులం బంగారం హామీ ఏమైంది?:**

కళ్యాణలక్ష్మి కింద రూ. 1,00,116తో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని వేముల పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బాల్కొండ నియోజకవర్గంలో సుమారు 5 వేల మంది ఆడబిడ్డల పెళ్లిళ్లు జరిగినట్లు ఆయన తెలిపారు. అయితే వారిలో ఒక్కరికీ తులం బంగారం అందలేదని వేముల ఆరోపించారు. ఆడపిల్లలకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామన్న హామీని కూడా ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లు పునరుద్ధరించాలి:**

గర్భిణులు, బాలింతలకు అండగా నిలిచిన కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని వేముల ఆరోపించారు. పేద బాలింతలు, చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ పథకాలను తక్షణమే పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పింఛన్లు, కళ్యాణలక్ష్మి, మిషన్ భగీరథ, గురుకుల విద్య, కేసీఆర్ కిట్ వంటి పథకాల ద్వారా పేద కుటుంబాలకు భరోసా కల్పించామని వేముల పేర్కొన్నారు.

**ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణంపై విమర్శలు:**

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్యుత్ పథకంపై వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శలు చేశారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నప్పటికీ, వినియోగం 200 యూనిట్లు దాటితే భారీ బిల్లులు వస్తున్నాయని ఆయన ఆరోపించారు. కేసీఆర్ హయాంలో 24 గంటల విద్యుత్ సరఫరా జరిగేదని, ప్రస్తుత పాలనలో తరచూ విద్యుత్ కోతలు విధిస్తున్నారని వేముల ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో బస్సు సర్వీసులు తగ్గాయని ఆయన విమర్శించారు.

**ఇందిరమ్మ ఇళ్లకు లక్కీ డ్రా పెట్టాలి:**

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో రాజకీయ పక్షపాతం జరుగుతోందని వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వకుండా అర్హులైన నిరుపేదలను పారదర్శకంగా ఎంపిక చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించి ఇళ్లను కేటాయించాలని కోరారు. అర్హులైన పేదలందరికీ రూ. 5 లక్షల ఆర్థిక సాయం పూర్తిస్థాయిలో అందించాలని, స్థలం లేని నిరుపేదలకు స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**మహిళల చేతులెత్తించి తీర్మానాలు:**

మహిళా సదస్సుకు వేలాదిగా తరలివచ్చిన మహిళల చేతులెత్తించి పలు డిమాండ్లపై ఏకగ్రీవ తీర్మానాలను ఆమోదింపజేశారు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ల పునరుద్ధరణ, మహిళలకు నెలకు రూ. 2,500 చెల్లింపు, పింఛన్లను రూ. 4 వేలకు పెంపు, కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం, ఇందిరమ్మ ఇళ్ల కింద రూ. 5 లక్షల సాయం వంటి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని వేముల డిమాండ్ చేశారు. ఈ తీర్మాన పత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పంపుతున్నట్లు తెలిపారు.

**'బాకీ కార్డులతో' కాంగ్రెస్ నేతలను నిలదీయాలి:**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను 'కాంగ్రెస్ బాకీ కార్డులతో' నిలదీయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటం కొనసాగిస్తామని వేముల స్పష్టం చేశారు.

అనంతరం మహిళలతో కలిసి వంటావార్పులో పాల్గొన్న వేముల ప్రశాంత్‌రెడ్డి, వారితో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం మహిళలతో సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది మహిళలు స్వచ్ఛందంగా తరలిరాగా, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముప్కాల్ మండల ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి వినాయక చవితి సమావేశానికి హాజరు కావాలని పిలుపు.



వినాయక చవితి పండుగ సందర్భంగా ముప్కాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.మండల పరిధిలో వినాయక విగ్రహాలను ప్రతిష్టిస్తున్న యువకులు, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు మరియు గణేష్ మండపాల నిర్వాహకులు అందరూ తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలని కోరారు.రాబోయే పండుగలను శాంతియుతంగా, ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు గణేష్ మండపాల నిర్వాహకులకు తగిన సూచనలు, మార్గదర్శకాలు అందించేందుకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ గారు ఈ సమావేశానికి హాజరు కానున్నారు. తేదీ 05-09-2026 శనివారం ఉదయం 10:00 గంటలకు క్షత్రియ ఫంక్షన్ హాల్, ఆర్మూర్ కావున వినాయక విగ్రహాలను ప్రతిష్టిస్తున్న ప్రతి మండప నిర్వాహకుడు తప్పనిసరిగా హాజరు కావాలని ముప్కాల్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి ) :** ఈ నెల 5,6.7వ తేదీలలో జాతీయ వికలాంగులకు వేదిక తెలంగాణ రాష్ట్ర శిక్షణ తరగతులను బోధన్ పట్టణంలో నిర్వహించటం జరుగుతుందని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల సమస్యల పట్ల సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నాయని, ఇచ్చిన హామీల అమలు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయని తెలిపారు. ఈ మూడు రోజులపాటు జరిగే శిక్షణ తరగతులలో సమస్యలను , వారి హక్కులను చట్టాలను చర్చించడంతోపాటు భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణలను నిర్ణయించటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ శిక్షణా తరగతుల ప్రారంభ సభలో రాష్ట్ర నాయకు లతో పాటు జిల్లా నాయకులు హాజరవుతారని, జిల్లాలో వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొని వీటిని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయం వేదిక జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గయిని రాములు, వేషాల గంగాధర్, నాయకులు చంటి, సిఐటియు జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్, జంగం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్స్ లో వైద్య చికిత్సకు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ ఎల్వోసీ అందజేత...



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి ) :** నియోజకవర్గంలో పేదవారికి నిమ్స్ లో చికిత్స పొందేందుకు ఎల్వోసీ అందజేస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని క్యాంపు కార్యాలయంలో శు క్రవారం ఎల్వోసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులైన వారికి ఎల్ఓసి ఇప్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. నగరంలోని వర్ని రోడ్ కు చెందిన సుధీర్ సంబంధిత వ్యాధితో బాదపడుతున్నారన్నారు. దీంతో నిమ్స్ లో చికిత్స కోసం రూ. 5 లక్షల ఎల్వోసీ వారి కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు. పార్టీలకతీతంగా పేదల ప్రాణాలను కాపాడటమే తన లక్ష్యమన్నారు. అలాగే హైదరాబాదులోని బీ బీ నగర్ ఎయిమ్స్ లో అత్యాధునిక సేవలు అందుబాటు వచ్చాయన్నారు. పేదలు దీర్ఘకాలిక వైద్య సమస్యలు ఉన్నవారు, అత్యవసర శస్త్రసికిత్సలు అవసరమైన వారు ఎయిమ్స్ కి వెళ్లాలని సూచించారు.

## టీయూసీఐ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి ) :** ఈ నెల 6న ఖమ్మంలో జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసిఐ)రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని కోటగల్లిలోని ఎన్.ఆర్ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6న ఖమ్మం జిల్లా కేంద్రంలో టియుసిఐ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కౌన్సిల్ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక విధానాలపై చర్చించడం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ సంక్షోభం కార్మిక వర్గంపై ప్రభావం అనే అంశంపై ఉపన్యాసం ఉంటుందన్నారు. కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు, పొందుతున్న అరకొర వేతనాలు, పరిష్కారాల కోసం భవిష్యత్ పోరాటాలను రూపొందిస్తామన్నారు. టియుసిఐ అనుబంధ కార్మిక సంఘాల ముఖ్య నాయకులు ఈ కౌన్సిల్లో పాల్గొంటారన్నారు. రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని కార్మికలోకానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టియుసిఐ జిల్లా నాయకులు కిరణ్, నాయకుల లక్ష్మీకాంత్, శ్రావణ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీసి కెమెరాలు ఏర్పాటు



**ధర్పల్లి (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 4** మండలంలోని ఇంద్రానగర్ తాండ పంచాయతీ పరిధిలో సర్పంచ్ బాలు నాయక్ ఆధ్వర్యంలో తాండవాసులు సీసి కెమెరాలు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ బాలు మాట్లాడుతు గ్రామంలో దొంగతనాలు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిర్మూలించడానికి సీసీ కెమెరాలు దోహదపడుతాయని అన్నారు ఇతర ప్రాంతాల నుండి వచ్చి పోయే అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడానికి ప్రధాన కోడళ్ళ వద్ద కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు తాండవాసుల సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు

## సరస్వతి శిశు మందిర్ లో కన్నుల పండుగగా కృష్ణాష్టమి వేడుకలు చిన్నారుల డాన్స్ లతో సందడి.



**ముప్కాల్, ప్రజాజోతి, సెప్టెంబర్ 4**

ముప్కాల్ మండల కేంద్రంలోని ఓం శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా చిన్నారులు చిన్ని కృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో ముస్తాబై కనువిందు చేశారు. పాఠశాల ఆవరణలో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు శ్రీకృష్ణ భక్తి గీతాలకు అద్భుతంగా డాన్స్ లు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బస్సుల కొరత డోరు వద్ద నిలబడి విద్యార్థుల ప్రయాణం



**కోటగిరి, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 4.** కోటగిరి. బోధన్ వైపు పాఠశాలలు, కళాశాలకు వెళ్లే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల కొరత ఇబ్బందిగా మారింది. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య పోతంగల్ నుంచి బోధన్ వైపు వచ్చే బస్సులు విద్యార్థులు, ప్రయాణికులతో ఫుల్లుగా రావడంతో కోటగిరి బస్ స్టేషన్ లో వేచి ఉన్న విద్యార్థులకు బస్సులు ఎక్కేందుకు అవకాశం లేకుండా పోతుంది. కొందరు డ్రైవర్లు బస్సులను ఆపకుండానే వెళ్లిపోతున్నారని విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రద్దీ కారణంగా కొందరు విద్యార్థులు, బాలికలు సైతం బస్సు డోర్ వద్ద నిలుచుని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉదయం వేళ అదనపు బస్సులు నడిపించాలని, కోటగిరి బస్ స్టేషన్ లో బస్సులు తప్పనిసరిగా ఆపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులు, ప్రభుత్వాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## నగరంలో ధర్నాచౌక్ లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంట-వార్పు



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి ) :** నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాన్ని నిరసిస్తూ శుక్రవారం నగరంలోని ధర్నా చౌక్ లో వంట-వార్పు కార్యక్రమం, సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ నీతూ కిరణ్, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు సిర్ప రాజు, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మహిళలకు నెలకు 2,500 ఆర్థిక సాయం, కేసీఆర్ కిట్‌కు ప్రత్యామ్నాయంగా హామీలు, కళ్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం, మహిళలకు స్కూటీలు వంటి అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని, మహిళలకు ఇచ్చిన హామీలు ఎక్కడ అంటూ ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రజా సమస్యలను, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమానికి మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుజిత్ సింగ్, సత్య ప్రకాష్, నవీద్ ఇక్బాల్, జగత్ రెడ్డి, ప్యాట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రయోజనాల కోసం జీవో 97ను రద్దు చేయాలి




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి ) :** పాలిటెక్నిక్ విద్యార్థుల విద్యా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జీవో 97ను వెంటనే రద్దు చేయాలని, ఐటిఐ విద్యార్థులతో పాలిటెక్నిక్ విద్యార్థులను విలీనం చేయవద్దని సామాజిక తెలంగాణ ఫ్రంట్ యునైటెడ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రామ్ చందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్య అనేది ప్రత్యేకమైన సాంకేతిక విద్యా విధానమని, పాలిటెక్నిక్ విద్యార్థులను ఐటిఐ విద్యార్థులతో విలీనం చేయడం వల్ల విద్యార్థుల విద్యా ప్రగతి, భవిష్యత్ అవకాశాలు, సాంకేతిక విద్యా ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. అందువల్ల పాలిటెక్నిక్ విద్యార్థులను ఐటిఐ విద్యార్థులతో విలీనం చేయకుండా ప్రస్తుతం ఉన్న ప్రత్యేక విద్యా విధానాన్ని కొనసాగించాలని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం విద్యార్థుల ప్రతినిధులతో, పాలిటెక్నిక్ అధ్యాపకులతో, సంబంధిత నిపుణులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థకు ప్రత్యేక గుర్తింపు, ప్రాధాన్యత కొనసాగించాలని, విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాలపై విద్యార్థి సంఘాలతో ప్రభుత్వం చర్చించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో సాంకేతిక విద్యను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ ఫ్రంట్ యునైటెడ్ ఉపాధ్యక్షులు క్రాంతి, కిరణ్ రాథోడ్ తదితరులున్నారు.

# సంస్కార భారతి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి ) :** సంస్కార భారతి ఇందూరు వారి ఆధ్వర్యంలో సాహితీ కళావేదిక సాహితీ విద్యానికేతన్ బోర్గాం లో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శుక్రవారం బాలగోకులం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చిన్ని కృష్ణులుగా, గోపికలుగా తమ వేషధారణతో అలరించారు. ఉత్తమ వేషధారణ ధరించిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. చివరగా ఉట్టిగొట్టే కార్యక్రమాన్నికూడా సందడిగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్కార భారతి ప్రాంత కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మాతృశ్రీ కన్వీనర్ వారలష్మి, ఉపాధ్యక్షులు బున్ని మల్లేష్, కార్యదర్శి సాయి రెడ్డి, ఉపాధ్యాయ బృందం, ప్రచార కార్యదర్శి బెజుగం శ్రీకాంత్ పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని చీమన్ పల్లి గ్రామంలో రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆదేశాల మేరకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్ కళ్లెం నర్సయ్య రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సుమారు 15 లక్షల పంపిణీ చేస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏనుగు రాజేందర్ రెడ్డి, గ్రామ పరిపాలన అధికారి లక్ష్మణ్,గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నందిలాల్, శ్రీనివాస్ బాదే ప్రవీణ్, రాజారెడ్డి, రాజవ్వ, జ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిని కలిసిన బట్టాపూర్ గ్రామ మహిళలు



**ప్రజాజ్యోతి, ఏర్గట్ల, సెప్టెంబర్ 04:** మోర్తాడ్ మండల కేంద్రంలో నిర్వహించిన మహిళల సమావేశానికి ఏర్గట్ల మండలం బట్టాపూర్ గ్రామానికి చెందిన గిరిజన, గ్రామీణ మహిళలు తరలివెళ్లారు. స్థానిక సర్పంచ్ భూషణ వేణి ప్రవీణ్ యాదవ్, 10వ వార్డు సభ్యుడు మాలవత్ భీమానాయక్, బిఆర్ఎస్ నాయకుడు బుఖ్య సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో మహిళలు సమావేశానికి హాజరయ్యారు.
సమావేశంలో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డిని మహిళలు కలుసుకుని మహిళల సంక్షేమం, గ్రామాభివృద్ధి తదితర అంశాలపై నాయకులతో చర్చించారు. బట్టాపూర్ నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరుకావడంతో సమావేశంలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యురాలు అమిత, బట్టపూర్ గ్రామ మహిళలు పాల్గిన్నారు
మహిళల భాగస్వామ్యంతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

# గొప్య తండాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన: భూక్య మంజుల సంతోష్ నాయక్



**సిరికొండ, ప్రజా జ్యోతి 4** సిరికొండ మండలంలోని గోప్య తండాలో శుక్రవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ గ్రామ సర్పంచ్ భూక్య మంజుల సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో పంపిణీ జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూక్యా మంజుల సంతోష్ నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు తీసుకొస్తుందని అందులో భాగంగా రాష్ట్రంలో నూతన రేషన్ కార్డుల పంపిణీలను జరుగుతున్నాయని నూతన రేషన్ కార్డులు పొందిన మహిళలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్యా రమేష్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ శివరాం, కారోబార్ రామచందర్, నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.





**బోధన్: (ప్రజా జ్యోతి)** బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ టీటీడీ కళ్యాణ మండపంలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని బోధన్ ఇస్కాన్ సెంటర్ ఆధ్వర్యంలో జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంత: కాలము నుండి ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ క్రమంలో ప్రత్యేక భజన కీర్తనలు నిర్వహిస్తూ మధ్యాహ్నం మహారథి నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు సాయంత్రం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆదరించాయి ఈ సందర్భంగా భగవద్గీత ప్రవచన కార్యక్రమాన్ని రత్నమై రాధిక మాతాజీ బోధించగా భక్తులు భక్తి పారవశంలో మునిగి తేలారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి సుమారు 5000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంతో బోధన్ పట్టణ ప్రజలు కృష్ణ నామ స్తోత్రం తో మంత్రముగ్ధులైనారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఇస్కాన్ సెంటర్ ప్రతినిధులు అశోక్ నీతాయి దాస్, సెంటర్ ప్రతినిధులు భక్తులు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గుత్పా, అలీసాగర్ ఆయకట్టుకు సాగునీటి విడుదలకు అనుమతి

-మొదటిపేజీ తరువాయి
ఎమ్మెల్యే భూపతి రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. గుత్పా, అలీసాగర్ ఎత్తిపోతల పథకాల పరిధిలోని ఆయకట్టుకు నిజాంసాగర్ నుంచే నీటిని విడుదల చేసి, రైతులకు సకాలంలో సాగునీరు అందించాలని మంత్రిని కోరారు. అలీసాగర్, గుత్పా లిఫ్ట్‌లకు ప్రతి 10 రోజులకు ఒకసారి నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం పంటలకు అత్యంత కీలకమైన దశ కావడంతో తక్షణమే నీటి విడుదల చేపట్టాలని వారు మంత్రిని కోరారు. వారి విజ్ఞప్తిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు. ఈ మేరకు అలీసాగర్ ఆయకట్టు పరిధిలోని సుమారు 48 వేల ఎకరాలకు, గుత్పా ఆయకట్టు పరిధిలోని సుమారు 35 వేల ఎకరాలకు కలిపి 83 వేల పైచిలుకు ఎకరాలకు ప్రయోజనం చేకూరేలా నీటిని విడుదల చేయనున్నారు. రోజుకు 1,500 క్యూసెక్కుల చొప్పున 10 రోజుల పాటు నీటిని విడుదల చేసేందుకు నీటిపారుదల శాఖ ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దీంతో ఖరీఫ్‌లో సాగు చేస్తున్న వరి పంటకు అవసరమైన సమయంలో నీరు అందడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రైతుల పంటలను కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, సాగునీటి విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని భూపతి రెడ్డి తెలిపారు. గుత్పా, అలీసాగర్ ఆయకట్టు రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్పందించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డికి జిల్లా రైతులు కృతజ్ఞతలు తెలిపారు. సాగునీటి విడుదలకు అనుమతి లభించడంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

# ముప్కాల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు.

**యాదవ పెద్ద సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు,అన్నదానం, శోభాయాత్ర.**



**ముప్కాల్, ప్రజాజోతి, సెప్టెంబర్ 4** కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ముప్కాల్ మండల కేంద్రంలో యాదవ పెద్ద సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు.సాయంత్రం నిర్వహించిన శోభాయాత్ర భక్తులను, ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. మహిళలు కోలాటాలతో సందడి చేయగా, చిన్నారులు వివిధ రకాల నృత్య ప్రదర్శనలు చేసి అలరించారు. దీంతో ముప్కాల్ మండల కేంద్రంలో ఎటుచూసినా పండగ వాతావరణం నెలకొంది.అనంతరం మార్కెట్ యార్డులో సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉట్టిని కొట్టేందుకు యువకులు ఉత్సాహంగా పాల్గొనగా, చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో యువకులు తరలివచ్చారు. ఉట్టి కొట్టే కార్యక్రమం సందర్భంగా సందడి నెలకొంది. కృష్ణాష్టమి వేడుకలు భక్తి, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరగడంతో నిర్వాహకులు, యాదవ సంఘం సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

# చిన్ని కన్నయ్య అడుగులతో ఆనందాల వెల్లువ



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి)** కృష్ణాష్టమి సందర్భంగా చిన్ని కన్నయ్య ముద్దు ముద్దు అడుగులేస్తూ, అంబాడుతూ ఇంటిల్లి పాదిని ఆనందంతో నింపుతున్నాడు. ఆ బుడిబుడి అడుగుల్లో అమాయకత్వం, ఆ చిరునవ్వులో దివ్యమైన కృష్ణ తేజస్సు కనిపిస్తున్నాయి. చిన్నారి కృష్ణుడి రూపంలో ప్రతి హృదయం భక్తి భావంతో పరవశిస్తోంది. వెన్నముద్దలా ముద్దొచ్చే ఆ రూపం అందరి మనసులను దోచుకుంటోంది. వేణుగానంలా మధురమైన నవ్వులతో, అల్లరి చేష్టలతో అందరికీ అపారమైన సంతోషాన్ని పంచుతున్నాడు. ఇలాంటి పవిత్రమైన కృష్ణాష్టమి రోజున శ్రీకృష్ణుని ఆశీస్సులు ప్రతి కుటుంబం పై కురవాలని, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, ఆనందం, శాంతి, సౌభాగ్యాలు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.

# మహాసభలను విజయవంతం చేయాలి



**ధర్పల్లి (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 4** మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 8,9, తేదీలలో నిర్వహించే అఖిలభారత రైతు కూలీ సంఘం మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భీమ్ గల్ ఏరియా కార్యదర్శి వడ్ల బాలయ్య ఒక ప్రకటనలో తెలిపారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అఖిలభారత రైతు కూలీ సంఘం జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య హాజరవుతున్నట్లు తెలిపారు ఈ మేరకు ధర్పల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజు మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను పార్టీ నాయకులు ఆవిష్కరించారు కార్యక్రమంలో జిల్లా నాయకుడు యం నర్స గౌడ్ ధర్పల్లి మండల నాయకులు నిమ్మల భూమేశ్వర్ గులాం హుస్సే న్ మలికి సంజీవ్ పెద్ద రాజగౌడ్ నడిపేన్న తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత



**ధర్పల్లి (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 4** మండల కేంద్రంలో ఎన్టీఆర్ కాలనీలోని శుక్రవారం రోజు ప్రజా పంపిణీ బియ్యం (పిడిఎస్) స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు కాలనీలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన టాటా ఏస్ వాహనాన్ని తనిఖీ చేశామని అందులో నాలుగు సంచుల ప్రజా పంపిణీ బియ్యం మొత్తం 3.5 క్వింటాళ్లు ఉన్నట్లు గుర్తించామని వివరించారు బియ్యం అక్రమ రవాణాకు ఉపయోగించిన వాహనంతో పాటు నిందితుడు షేక్ అల్తాఫ్ (30) ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఈ ఘటనకు సంబంధించి సంబంధిత అధికారులకు సమాచారం అందించి పంచనామ నిర్వహించినట్లు తెలిపారు

# పెద్దమ్మ ఆలయంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

ప్రతి నెలా మొదటి శుక్రవారం అన్నదానం.. దాతలు ముందుకు రావాలి

**ప్రజాజ్యోతి ,ఏర్గట్ల, సెప్టెంబర్ 04:** మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయం వద్ద ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాతగా వార్డు సభ్యుడు జూంగల గంగాధర్ వ్యవహరించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జూంగల గంగాధర్ మాట్లాడుతూ ప్రతి నెల మొదటి శుక్రవారం పెద్దమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదానం నిర్వహించేందుకు ఆసక్తి ఉన్న దాతలు తమను సంప్రదించాలని కోరారు. అనంతరం సున్నపు శ్రీనివాస్, జూంగల శ్రీనివాస్‌తో పాటు పలువురు ముదిరాజ్ సంఘం సభ్యులు దాత జూంగల గంగాధర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఉట్టి కొట్టిన మొచ్చే సాయి: ఇందల్వాయిలో ఘనంగా ఉట్టి ఉత్సవం



**ఇందల్వాయి, సెప్టెంబర్ 04,(ప్రజా జ్యోతి ):** మండల కేంద్రమైన ఇందల్వాయి గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ అభివృద్ధి కమిటీ (వీడీసీ) ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే పోటీ స్థానికులను, యువతను విశేషంగా ఆకట్టుకుంది. ?స్థానిక యువకులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ పోటీలో గ్రామానికి చెందిన మొచ్చే సాయి అత్యంత ప్రతిభ కనబరిచి ఉట్టిని కొట్టి విజేతగా నిలిచారు. ఉట్టి కొట్టిన విజేతను వీడీసీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించి, బహుమతిని అందజేశారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లోకాని గంగామణి, గంగారాం, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వీడీసీ అధ్యక్షుడు రియాజ్, ఉప అధ్యక్షుడు బాగిర్తి నారాయణ, తేలు రాములు, వీడీసీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# గడ్కోల్ గ్రామంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**సిరికొండ, ప్రజా జ్యోతి**
సిరికొండ మండల కేంద్రంలోని గడ్కోల్ గ్రామంలో గోపాల కాలువ నిర్వహించి భక్తిశ్రద్ధలతో భజనలతో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంద్ర లాత శంకర్ మాజీ సర్పంచ్ దేవ గౌడ్ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ కామారెడ్డి సంతోష్ రెడ్డి, గొల్ల రాములు, భూషణ్ రెడ్డి, లింగంపల్లి పోచయ్య, తలారి విజయ్, మెరుగు రాజమోహన్, కైపత్తి రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# చివరి ఆయకట్టుకు నీరెక్కడ?

**ఎడపల్లి, సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి):** అలీసాగర్ ప్రాజెక్టులో అందుబాటులో ఉన్న నీటిని వెంటనే కెనాల్స్‌కు విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు నీరు అందించి రైతుల పంటలను కాపాడాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అలీసాగర్ ప్రాజెక్టు వద్ద రైతుల సమస్యలపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలతో రైతులు వరి నాట్లు వేసుకున్నారని, పంట ప్రస్తుతం కీలక దశలో ఉందని తెలిపారు. కెనాల్స్‌లో నీరు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, ప్రాజెక్టుల్లో పూర్తి స్థాయిలో నీరు లేకపోయినా ప్రస్తుత పంటను కాపాడుకునేంత నీరు అందుబాటులో ఉందని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న నీటిని రైతులకు అందించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు.

**చివరి ఆయకట్టు వరకు నీరు అందాలి.**

నీటి విడుదలలో ఎలాంటి పక్షపాతం ఉండకూడదని, కెనాల్ ప్రారంభ ప్రాంతాలకే నీటిని పరిమితం చేయకుండా చివరి ఆయకట్టు వరకు సమానంగా నీరు చేరేలా అధికారులు పక్కా ప్రణాళికతో నీటి సరఫరా చేయాలని వడ్డీ మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. చివరి రైతు పొలానికి నీరు చేరినప్పుడే నీటి విడుదలకు అర్థం ఉంటుందని స్పష్టం చేశారు. ఐడీసీ సమావేశం, కలెక్టర్ ఆధ్వర్యంలో చర్చలు జరిగినప్పటికీ ఇప్పటివరకు నీటి విడుదలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు. పంట చేతికొచ్చే వరకు ఆలస్యం చేస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**48 గంటల డెడ్‌లైన్.**

48 గంటల్లోగా నీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేయాలని లేదా నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ గడువులో ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున రైతులను సమీకరించి అలీసాగర్ ప్రాజెక్టు వద్ద టెంట్లు వేసుకుని, నీరు విడుదల చేసే వరకు అక్కడి నుంచి కదలబోమని హెచ్చరించారు.

**నిజాంసాగర్ నీరు రైతుల హక్కు.**

నిజాంసాగర్ ప్రాజెక్టులో ఉన్న నీటిని బోధన్ నియోజకవర్గంతో పాటు దిగువ ప్రాంతాల రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. నిజాంసాగర్ నుంచి డీ–50 నుంచి డీ–74 వరకు నీటిని నిలిపివేసే హక్కు ఎవరికీ లేదన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న సుమారు 13 టీఎంసీల నీటిని కనీసం ఒక పంటను కాపాడేందుకు వినియోగించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.

గుత్ప, అలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు సప్లిమెంటరీ నీటి అవసరాల కోసం ఏర్పాటు చేసినవేనని, వాటి పేరుతో దిగువ ప్రాంతాల రైతులకు ఉన్న నీటి హక్కులను విస్మరించరాదన్నారు. అలీసాగర్ పైనున్న ప్రాంతాలకు మాత్రమే నీరు ఇచ్చి దిగువ ఆయకట్టు రైతులను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు.

**రైతు అడుగుతున్నది నీరొక్కటే.**

నిజామాబాద్ జిల్లా రాష్ట్రానికి అన్నపూర్ణ లాంటిదని వడ్డీ మోహన్‌రెడ్డి అన్నారు. రైతులు ప్రభుత్వాన్ని ఆస్తులు అడగడం లేదని, ప్రత్యేక ప్రయోజనాలు కోరడం లేదని, "పంటను కాపాడుకునేందుకు నీరు ఇవ్వండి" అని మాత్రమే కోరుతున్నారని తెలిపారు.రైతులకు నీరు అందించాల్సిన సమయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడితే దాని బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. రైతు పండించిన ధాన్యమే రాష్ట్ర ప్రజలకు అన్నం పెడుతోందని, అలాంటి రైతును కాపాడుకోవడం పాలకులు, ప్రతిపక్షాలందరి బాధ్యత అని పేర్కొన్నారు.

**నాయకులు చొరవ చూపాలి.**

స్థానిక ఎమ్మెల్యేతో పాటు జిల్లాలోని ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి తక్షణమే నీటిని విడుదల చేయించాలని కోరారు. కలెక్టర్, ఇరిగేషన్ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీలతో మాట్లాడి రైతులకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్‌రెడ్డి చొరవ తీసుకుని బోధన్ ప్రాంత రైతుల పంటలను కాపాడేందుకు కృషి చేయాలని కోరారు. పార్టీలు, రాజకీయాలు వేరైనా రైతును, పంటను కాపాడుకోవడమే అందరి ధర్మమని అన్నారు. ప్రభుత్వం 48 గంటల్లో స్పందించకపోతే రైతుల పక్షాన బీజేపీ ముందుండి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతుందని వడ్డీ మోహన్‌రెడ్డి హెచ్చరించారు. ఎలాంటి పక్షపాతాలకు తావులేకుండా అలీసాగర్ నీటిని వెంటనే విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు ఎడపల్లి మండల అధ్యక్షుడు కోల ఇంద్రకరణ్, నవీపేట్ మండల అధ్యక్షుడు ద్యాగ సరిన్, బోధన్ మండల అధ్యక్షుడు సిర్ప సుదర్శన్, రైతు నాయకులు సూర కిరణ్, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

# క్యాసంపల్లి తండాలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు







చిన్ని కృష్ణులు, గోపికల వేషధారణలో చిన్నారుల సందడి.

ఆటపాటలు, నృత్యాలతో అలరించిన బాలబాలికలు

**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు పండుగల విశిష్టతను తెలియజేసే ఉద్దేశంతో అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో పండుగ వాతావరణం నెలకొంది. శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులను ఎంతో అందంగా ముస్తాబు చేశారు. పలువురు చిన్నారులకు చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణ చేయించగా, మరికొందరు చిన్నారులు వివిధ రకాల సంప్రదాయ వేషధారణల్లో కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారులకు నెమలి పింఛం, కృష్ణుడి అలంకరణలు, సంప్రదాయ దుస్తులు ధరింపజేయడంతో వారు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. చిన్ని కృష్ణుల వేషధారణలో చిన్నారులు అంగన్వాడీ కేంద్రాల్లో సందడి చేయడంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు చిన్నారులతో వివిధ రకాల ఆటపాటలు నిర్వహించారు. కృష్ణుడికి సంబంధించిన పాటలు, భక్తి గీతాలతో పాటు చిన్నారులకు ఆసక్తి కలిగించే పాటలను పాడిస్తూ వారిని ఉత్సాహపరిచారు. చిన్నారులు పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ తమ ప్రతిభను ప్రదర్శించారు. కొందరు చిన్నారులు కృష్ణుడి వేషధారణలో చేసిన నృత్యాలు, హావభావాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారుల కేరింతలు, ఆటపాటలతో అంగన్వాడీ కేంద్రాలు సందడిగా మారాయి. అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ పండుగలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా వాటి వెనుక ఉన్న సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను చిన్నారులకు పరిచయం చేయడానికి మంచి అవకాశమని తెలిపారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిన్నారులకు శ్రీకృష్ణుడి బాల్య జీవితం, ఆయన చేసిన బాల్య లీలలు, ధర్మం, మంచితనం, సత్యం వంటి విలువల గురించి సరళమైన రీతిలో వివరించారు. చిన్నారులు ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, సామాజిక నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు సైతం కార్యక్రమానికి హాజరై తమ చిన్నారుల వేషధారణలను చూసి ఆనందించారు. తమ పిల్లలను కృష్ణుడు, గోపికల వేషధారణలో చూసి తల్లిదండ్రులు మురిసిపోయారు. చిన్నారులను అందంగా తయారు చేసి కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహించిన అంగన్వాడీ టీచర్లను తల్లిదండ్రులు అభినందించారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను తరచూ నిర్వహించడం ద్వారా పిల్లలకు మన పండుగలు, సంప్రదాయాలు, సంస్కృతిపై అవగాహన పెరుగుతుందని గ్రామస్తులుపేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు చిన్నారులకు ఆహ్లాదాన్ని, తల్లిదండ్రులకు ఆనందాన్ని పంచాయి. చిన్నారుల ఆటపాటలు, నృత్యాలు, రంగురంగుల వేషధారణలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. చివరగా చిన్నారులను అంగన్వాడీ సిబ్బంది అభినందించి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ల ఈ కార్యక్రమంలో గ్రామ అంగన్వాడీ టీచర్లు సుకన్య, ఆయమ్మలు, అంగన్వాడీ చిన్నారులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. చిన్నారుల సందడితో క్యాసంపల్లి తండా అంగన్వాడీ కేంద్రాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

# ఎల్లారెడ్డిలో కొరివి కృష్ణా స్వామిముదిరాజ్ జయంతి



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -4(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ముదిరాజ్ సంఘ భవనంలో శుక్రవారం ముదిరాజ్ సంఘ సభ్యులు కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ జయంతి వేడుకలు ఎల్లారెడ్డి ముదిరాజ్ మండల అధ్యక్షులు ప్యాలాల రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు బట్టు విట్టల్ ముదిరాజ్ మాట్లాడుతూ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ ఒక్క 133 జయంతి వేడుకలు ఎల్లారెడ్డి లో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ హైదరాబాద్ సామాజిక, రాజకీయ, విద్యా రంగాల్లో ప్రముఖంగా పనిచేసిన నాయకుడని ఆయన రచయిత, పాత్రికేయుడు, విద్యావేత్త, మున్సిపల్ కౌన్సిలర్‌గా సేవలందించారు అని తెలిపారు. 1957--1958లో హైదరాబాద్ మొదటి మేయర్‌గా పనిచేశారాని అన్నారు.కృష్ణస్వామి ముదిరాజ్ పేద ముదిరాజ్ కుటుంబంలో జన్మించి, కష్టపడి విద్యాభ్యాసం చేశారని చాదర్‌ఘాట్ ఉన్నత పాఠశాలలో మెట్రిక్యులేషన్, నిజాం కళాశాలలో ఇంటర్మీడియట్ తరువాత బొంబాయిలో ముద్రణ, ప్రచురణ సాంకేతికతపై శిక్షణ పొంది కొంతకాలం నిజాం ప్రభుత్వ ప్రధానమంత్రి మహారాజ్ కిషన్ ప్రసాద్ వద్ద ప్రైవేట్ కార్యదర్శిగా, తరువాత ఆడిటర్ జనరల్ కార్యాలయంలో పనిచేసి రచయిత, పాత్రికేయుడిగా

ఆయనకు చరిత్ర, జర్నలిజం, ప్రచురణ రంగాలపై గొప్ప ఆసక్తి ఉండేదన్నారు.

డెక్కన్ స్టార్' అనే ఆంగ్ల పత్రికలో,


మసావత్, న్యూ ఎరా' వంటి ఉర్దూ పత్రికలకు సంపాదకత్వం వహించారు.అదేవిధంగా

సియాసత్,రయ్యత్,రహనుమా-ఎ-దక్కన్ 'ఎమ్రోజ్' వంటి పత్రికల్లో వ్యాసాలు రాసి 1925లో స్వంత ముద్రణాలయాన్ని స్థాపించారని తెలిపారు. 1929లో హైదరాబాద్ నగర చరిత్ర, సంస్కృతి, భవనాలు, ప్రముఖ వ్యక్తుల గురించి వివరించే 'పిక్టోరియాల్ హైదరాబాద్ ' గ్రంథాన్ని ప్రచురించారు ఈ గ్రంథం హైదరాబాద్ చరిత్రకు ముఖ్యమైన దస్తావేజుగా గుర్తించబడిందన్నారు. 1922లో ఆయన ముదిరాజ్ మహాసభను స్థాపించి, సమాజంలో ఐక్యత, విద్య, సామాజిక చైతన్యం పెంపొందించేందుకు కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల కృష్ణా ముదిరాజ్,మండల అధ్యక్షులు ప్యాలల రాములు, పట్టణ అధ్యక్షులు కోర్న నారాయణ, ఉపాధ్యక్షులు నిల సిద్దిరాములు, మర్రి ప్రకాష్, మర్రి బాలకిషన్, జక్కుల సంతోష్,జక్కుల అశోక్, మాజీ సర్పంచ్ బాలయ్య, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ సంతోష్, జనముల పోచయ్య, నిజ్జన మహేందర్, కెబి రాజు, గగన్, మర్రి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# తెరపైకి సామాజిక న్యాయం

మారుతున్న రాజకీయ సమీకరణలు

ఇందూరు నుంచి మహేష్ కుమార్ గౌడ్ లేదా ఈరవత్రి అనిల్ కు అవకాశం..





**ధర్పల్లి (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 4 :** దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ భర్తరఫ్ తదితర పరిణామాల అనంతరం మంత్రివర్గ విస్తరణ పై జిల్లా వ్యాప్తంగా జోరుగా చర్చ జరుగుతుంది ఈసారి జిల్లాకు తప్పకుండా మంత్రి పదవి వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కనుక సామాజిక న్యాయం అనే కోణంలో పరిశీలిస్తే సామాజిక సమీకరణలో భాగంగా ఇందూరు నుండి బీసీ సామాజిక వర్గానికి చెందిన జిల్లా వాస్తవ్యుడు టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఈరవత్రి అనిల్ కుమార్ పేర్లు వినిపిస్తున్నాయి బీసీ కోటాలో అయినట్లయితే మహేష్ కుమార్ గౌడ్ కు తొలి ప్రాధాన్యం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది ఆయన పదవీకాలం ఈనెల 15 తో ముగుస్తుంది దీంతో అధిష్టానం ఆయననే తిరిగి పిసిసి అధ్యక్షుడిగా కొనసాగిస్తుందా లేక కీలకమైన మంత్రి పదవిని కట్టబెడుతుందా అనేది పార్టీ వర్గాల్లో ఆసక్తర చర్చ జరుగుతోంది ఇది ఇలా ఉంటే మరోవైపు కొండా సురేఖ పద్మశాలి సామాజిక వర్గం కావడంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కనుక ప్రస్తుతం అదే సామాజిక వర్గానికి మంత్రివర్గంలో ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తే జిల్లాకు చెందిన బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ కు అవకాశం దక్కవచ్చని రాజకీయ విశ్లేషకులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు 2009లో ప్రజారాజ్యం పార్టీ నుండి ఈరవత్రి అనిల్ బాల్కొండ ఎమ్మెల్యేగా గెలుపొందారు ఆ తర్వాత 2011లో కాంగ్రెస్ పార్టీలో ప్రజారాజ్యం పార్టీ విలీనం చేసిన విషయం తెలిసిందే అప్పటినుండి అనిల్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారు మాజీ క్రికెటర్ అజారుద్దీన్ కు ముందు మంత్రి పదవి ఇచ్చాక తర్వాత ఎమ్మెల్సీగా ఎన్నుకున్న విషయాన్ని రాజకీయ విశ్లేషకులు ఉదాహరణగా చూపుతున్నారు అనిల్ కు కూడా అలాంటి అవకాశం వచ్చిన ఆశ్చర్యం లేదని భావిస్తున్నారు

# డివైడర్ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు.. డ్రైవర్ దుర్మరణం

కామారెడ్డి జిల్లా జుక్కల్ చౌరస్తా సమీపంలోని 161వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.



**డోంగ్లి సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా జుక్కల్ చౌరస్తా సమీపంలోని 161వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి బిచ్కుంద వైపు వెళ్తున్న హైదరాబాద్-1 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు జుక్కల్ మండలంలోని కౌలాస్ చౌరస్తా సమీపంలో అదుపుతప్పి డివైడర్ను బలంగా ఢీకొట్టింది. దీంతో బస్సు బోల్తా పడటంతో డ్రైవర్ డి. ఆంజనేయులు సీటు కింద చిక్కుకుని అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంలో కండక్టర్కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్సులో ప్రయాణిస్తున్న 13 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. వారికి ఎలాంటి గాయాలు కాలేదని స్థానికులు తెలిపారు.ప్రమాదానికి సుమారు 200 మీటర్ల ముందునుంచే బస్సు అదుపుతప్పి వంకరగా వెళ్తుండటాన్ని ప్రయాణికులు గమనించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దీంతో భయాందోళనకు గురైన ప్రయాణికులు కేకలు వేసినట్లు చెప్పారు. సమాచారం అందుకున్న పోలీసులు, హైవే పెట్రోలింగ్ సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు. బస్సును పైకి లేపి డ్రైవర్ ఆంజనేయులు మృతదేహాన్ని బయటకు తీశారు. ప్రమాదంలో బస్సు బోల్తా పడటంతో పాటు ముందు రెండు టైర్లు కూడా విడిపోయాయి. ప్రమాదానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనపై బాన్సువాడ డీఎస్పీ విట్టల్ రెడ్డి,బిచ్కుంద సీఐ రవికుమార్, ఘటనాస్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. ఘోర ప్రమాదంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

# మండలంలోని వార్డు సభ్యుల కమిటీ సమావేశం



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల వార్డ్ మెంబర్స్ పోరం కమిటీ మద్దికుంట, జగదాంబ తండా మరియు వివిధ గ్రామాల ను పర్యటించి , వార్డ్ సభ్యుల సమస్యలను, వారి హక్కులను గురించి చర్చించి మరియు గౌరవ వేతలనల గురించి మాట్లాడటం జరిగింది. రామారెడ్డి మండల వార్డు సభ్యుల అధ్యక్షుడు చేన్నంశెట్టి ప్రశాంత్,ఉపాధ్యక్షుడు కరికే సత్యరాజ్,ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ శేఖర్, సలహాదారులు రెడ్డి మల్లేష్,వార్డు సభ్యులు హరీష్, మరియు ఆయా గ్రామాల వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.ఆయా గ్రామాల వార్డు సభ్యులు నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి





మల్లికార్జున్ ఖర్గే ని అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

కుల వివక్షకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాడుతోంది

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పై కుల వివక్షకు పాల్పడిన ఘటనను ప్రశ్నించిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై కేంద్ర ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.నిజాంసాగర్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, జుక్కల్ ఎమ్మెల్యేలక్ష్మీకాంతా రావు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి,డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

**షబ్బీర్ అలీ మాట్లాడుతూ....!**

దేశంలో కుల వివక్షకు, అంటరానితనానికి, మనిషిని మనిషిగా తక్కువ చేసి చూసే విధానాలకు స్థానం లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్న సభా ప్రాంగణాన్ని గంగా జలాలతో శుద్ధి చేశారంటూ వచ్చిన ఘటన తీవ్రంగా ఖండించదగినదని అన్నారు.ఖర్గే ఒక దళిత నాయకుడు కావడం వల్ల ఆయన పాల్గొన్న ప్రదేశాన్ని శుద్ధి చేయాల్సిన పరిస్థితి వచ్చిందని భావించడం అత్యంత దురదృష్టకరం. ఇది కేవలం ఖర్గే ని అవమానించడం కాదు..? రాజ్యాంగాన్ని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను అవమానించడమే అని షబ్బీర్ అలీ అన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ పోరాటం చేస్తూనే ఉందని, భవిష్యత్తులో కూడా అదే స్ఫూర్తితో పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.కులం మనిషి పుట్టుకను నిర్ణయించవచ్చు కానీ అతని గౌరవాన్ని నిర్ణయించదు. ప్రతి భారతీయుడికి ఆత్మగౌరవంతో జీవించే హక్కు ఉంది. రాజ్యాంగం ఇచ్చిన సమానత్వాన్ని ఎవరూ కాలరాయలేరు అని అన్నారు.ప్రజా సమస్యలను ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ గొంతును అక్రమ కేసులతో అణచి వేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని షబ్బీర్ అలీ ఆరోపించారు.

ప్రజల తరపున ప్రశ్నించడం రాహుల్ గాంధీ హక్కు. ప్రశ్నించే గొంతును కేసులతో భయపెట్టాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరింత బలంగా ప్రజల మధ్య నిలబడతారు. రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి అని డిమాండ్ చేశారు.

ఖర్గే ని అవమానించిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

**కేసీఆర్ ప్రతిపక్ష నేత రాజీనామా చేయాలి...!**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై షబ్బీర్ అలీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.పదేళ్ళ అధికారంలో ఉన్న కేసీఆర్ ఇప్పుడు ప్రతిపక్ష నాయకుడిగా కూడా ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారు. ప్రజల కోసం పనిచేయని నాయకుడికి ప్రతిపక్ష నాయకుడి పదవి ఎందుకు? ప్రజల సమస్యలను పట్టించుకోని కేసీఆర్ వెంటనే ప్రతిపక్ష నాయకుడి పదవికి రాజీనామా చేయాలి. అని షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు.

**కామారెడ్డి ప్రజలకు కేసీఆర్ క్షమాపణ...!**

కామారెడ్డి నుంచి పోటీ చేసిన కేసీఆర్ ఈ ప్రాంత ప్రజలకు ఏం చేశారు. వారి సమస్యల గురించి అసెంబ్లీలో ఏం మాట్లాడారు ప్రజలకు చెప్పాలి.వరదలు,భారీ వర్షాలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయిన సమయంలో బాధితులను పరామర్శించడానికి కూడా కేసీఆర్ రాలేదు. కేటీఆర్ రాలేదు. బీఆర్ఎస్ నాయకత్వం ప్రజల పక్కన నిలబడలేదు అని విమర్శించారు.

బీఆర్ఎస్ పార్టీకి భారీగా నిధులు ఉన్నాయని చెబుతున్నప్పటికీ, కామారెడ్డి ప్రజలకు కనీస సహాయం కూడా చేయలేదని ఆరోపించారు.బీఆర్ఎస్ ఖాతాలో వందల కోట్ల రూపాయల నిధులు ఉన్నాయని చెబుతున్నారు. కామారెడ్డిలో పోటీ చేసిన కేసీఆర్ ఆ నిధుల నుంచి ఈ ప్రాంత ప్రజలకు ఎంత సహాయం చేశారు? ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? ప్రజలు దీనిపై సమాధానం కోరుతున్నారు..?అని షబ్బీర్ అలీ ప్రశ్నించారు.

**వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధం..!**

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల మన్ననలు పొందుతున్నాయని షబ్బీర్ అలీ అన్నారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏమి చేసింది? కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల్లో ఏమి చేసింది? ప్రజల ముందే చర్చకు మేము సిద్ధంగా ఉన్నాం. పదేళ్ల బీఆర్ఎస్ పాలనను, కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను అభివృద్ధి, సంక్షేమం, విద్య, వైద్యం, రైతులు, మహిళలు, యువత, పేదల సంక్షేమం వంటి అన్ని అంశాల్లో పోల్చుకుందాం అని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతులకు మద్దతు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు,స్మార్ట్ రేషన్ కార్డులు, విద్యా సంస్థల అభివృద్ధి, ఆరోగ్య రంగంలో మౌలిక వసతుల బలోపేతం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే మా లక్ష్యం అని షబ్బీర్ అలీ అన్నారు.కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, గ్రంధాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని సందీప్, పీసీసీ జనరల్ సెక్రటరీ ఇంద్రకరణ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్లు గూడెం శ్రీనివాస్ రెడ్డి, అంతంపల్లి సుధాకర్ రెడ్డి, భీమ్ రెడ్డి, నవసిలాల్ నాయక్ , అనంత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు నరేందర్ రెడ్డి, పాత రాజు, అంకం కృష్ణారావు, ఆశబోయిన శ్రీనివాస్ , రాజా గౌడ్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు, మహిళా కాంగ్రెస్,ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదు





నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్

కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి కామారెడ్డి రానున్న గణేష్ ఉత్సవాల నేపథ్యంలో డీజే నిర్వాహకులు పోలీసుల నిబంధనలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలు ఏర్పాటు చేయరాదని కామారెడ్డి డీఎస్పీ శ్రీ మధుసూదన్ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి డీజేలు నిర్వహించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం కామారెడ్డి సబ్ డివిజన్ పరిధిలోని డీజే నిర్వాహకులు, ఆపరేటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రానున్న గణేష్ ఉత్సవాల సందర్భంగా పాటించాల్సిన నిబంధనలు, డీజే నిర్వహణకు సంబంధించిన చట్టపరమైన అంశాలపై నిర్వాహకులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా డీఎస్పీ మధుసూదన్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా డీజేలు ఏర్పాటు చేసి అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించరాదని తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా శబ్ద కాలుష్యాన్ని నియంత్రించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముఖ్యంగా పండుగల సమయంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు.

పోలీసులు సూచించిన నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, అనుమతులు లేకుండా డీజేలు ఏర్పాటు చేయడం, అధిక శబ్దంతో వాటిని వినియోగించడం వంటి చర్యలకు పాల్పడితే బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. నిబంధనలు తమకు తెలియవని చెప్పి తప్పించుకునే అవకాశం ఉండదని, ఇప్పటికే డీజే నిర్వాహకులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని పోలీస్ శాఖ ముందస్తు చర్యల్లో భాగంగానే డీజే నిర్వాహకులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు, భక్తులు పోలీసులకు సహకరించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, శాంతియుత వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలని కోరారు.

ఈ అవగాహన కార్యక్రమంలో కామారెడ్డి ఇన్‌స్పెక్టర్ నరహరి, కామారెడ్డి రూరల్ సీఐ శ్రీధర్, దేవనపల్లి ఎస్సై రంజిత్‌తో పాటు కామారెడ్డి సబ్‌డివిజన్ పరిధిలోని డీజే నిర్వాహకులు, ఆపరేటర్లు పాల్గొన్నారు.

# గాంధారి లబానా తాండల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

సంప్రదాయ పద్ధతిలో మట్టి ప్రతిమల తయారీ.. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు



**గాంధారి, సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి )** గాంధారి మండలంలోని లబానా తాండల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నేరల్, చేద్మల్, గుర్జాల్, కాయితీ తాండ, గొల్లడి తాండ, తిప్పరం తాండ, బీర్మల్ తాండ, నాగ్లూరు తాండ, సిద్దాపూర్ తాండ, కొండాపూర్ తాండ, చింతల్‌పేట్ తాండ, శ్యామ్‌రావు తాండతో పాటు ఇతర లబానా తాండల్లో ప్రజలు సంప్రదాయ పద్ధతుల్లో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు, పురుషులు సంప్రదాయ దుస్తులు ధరించి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు సామూహికంగా మాతృభాషలో భజనలు, భక్తిగీతాలు ఆలపించారు. చేన్లలోని పవిత్ర మట్టి, బావి నీరు, ప్రత్యేక ఆకులను సేకరించి చెక్క పీఠంపై శ్రీకృష్ణుడి మట్టి ప్రతిమలను స్వయంగా తయారు చేసి పూజలు నిర్వహించారు.కృష్ణాష్టమి సందర్భంగా లబానా మహిళలు, పురుషులు నిష్టతో ఉపవాస దీక్ష చేపట్టారు. రోజంతా ఆహారం, నీటిని తీసుకోకుండా శ్రీకృష్ణుడిని ఆరాధించారు. రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సంప్రదాయ తీపి పదార్థమైన 'మాళ్‌పూరీ'ని నైవేద్యంగా సమర్పించి ఉపవాస దీక్షను విరమించారు.కృష్ణాష్టమి లబానా సమాజానికి అత్యంత ముఖ్యమైన పండుగ అని లబానా నాయకులు తెలిపారు. పండుగ అనంతరం శ్రీ బాలాజీ పండుగను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మరుసటి రోజు స్వయంగా తయారు చేసి పూజించిన శ్రీకృష్ణుడి మట్టి ప్రతిమలను సమీపంలోని చెరువుల్లో నిమజ్జనం చేసి వేడుకలను ముగించనున్నట్లు తెలిపారు.తాండల్లో నిర్వహించిన వేడుకల్లో మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నంగర వాయిద్యాల మోతలు, సంప్రదాయ సాంస్కృతిక నృత్యాలతో తాండల్లో సందడి నెలకొంది. దీంతో ఆయా తాండల్లో పండుగ వాతావరణం నెలకొంది.

# ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల దోపిడి

-మొదటిపేజీ తరువాయి

అదుపు లేకుండా పోయింది. నస్రుల్లాబాద్ మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడి, నిబంధనల విస్మరణపై ప్రత్యేక కథనం.

**అర్హత లేని వారితో బోధన...**

నస్రుల్లాబాద్ మండలంలో కొనసాగుతున్న పలు ప్రైవేట్ పాఠశాలలో అర్హత లేని ఉపాధ్యాయులతో బోధన చేయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో వారికి తక్కువ జీతాలు ఇస్తూ బోధన చేయిస్తున్నారని, ఇలాంటి పాఠశాలలను గుర్తించి అధికారులు పర్యవేక్షణ పెట్టి చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

**ప్రచారం మెండు.. అరకొర బోధన**

మండలంలోని కొన్ని పాఠశాలలో కార్పొరేట్ స్థాయి బోధన అంటూ ప్రచారం మెండుగా చేస్తున్నాయి. కాని ఆయా పాఠశాలల్లో అరకొర బోధన చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొన్ని పాఠశాలలో ఇంగ్లీష్ భాషపై పట్టు లేకపోవడంతో, విద్యార్థులు లేవనెత్తే ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక పలువురు ఉపాధ్యాయులు గైడ్స్ తెప్పించుకొని కాలం వెళ్లదీస్తున్నారనే విమర్శలు సైతం ఉన్నాయి.

**రేకుల పెడ్డులోనే బోధన..**

మరికొన్ని పాఠశాలలో కొన్ని తరగతులను రేకుల షెడ్డులోనే బోధన సాగిస్తున్నారు. నిబంధనలు సైతం విస్మరిస్తున్నారు. మరికొన్ని పాఠశాలల తీరు మరింత ఆశ్చర్యకరంగా ఉంది. తమ పిల్లలు ఏదైనా మర్చిపోతే తీసుకెళ్లి ఇద్దామన్నా.., పాఠశాలలో ఏదైన ప్రోగ్రామ్ జరిగినా పేరెంట్స్ను అనుమతించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై విద్యార్థి సంఘాల నాయకులు సైతం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పలు పాఠశాలల నిబంధనల విస్మరణ విద్యశాఖ అధికారుల దృష్టికి వెళ్లినా చూసీచూడనట్లు ఉండటంపై వారి తీరుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి నిబంధనలు పాటించని ఆ పాఠశాలలపై అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఏంతైనా ఉంది.

# కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

**మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆధ్వర్యంలో నిజాంసాగర్‌లో భారీ నిరసన.. హామీలు అమలు చేయాలని డిమాండ్**





**నిజాంసాగర్, సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ జుక్కల్ నియోజకవర్గం నిజాంసాగర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మహిళలు, వృద్ధులు, వికలాంగులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా హన్మంత్ షిండే మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలును విస్మరించిందని ఆరోపించారు.ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు.మహిళలకు ఇచ్చిన హామీలు, వృద్ధులకు ప్రకటించిన సంక్షేమ పథకాలు, వికలాంగులకు అందించాల్సిన ప్రయోజనాలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై తమ నిరసనను వ్యక్తం చేశారు.నిజాంసాగర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి మహిళలు, వృద్ధులు, వికలాంగులు తరలివచ్చారు.బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వంపై ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ దాఫేదర్ రాజు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పట్లోళ్ల దుర్గారెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి

-- బస్సు డ్రైవర్ మృతి తీవ్రంగా కలిచివేసింది

-- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 04(ప్రజా జ్యోతి)** జుక్కల్ ఎక్స్ రోడ్ దాటి బిచ్కుంద సమీపంలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైన ఘటనపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్-1 డిపోకు చెందిన బస్సు నంబర్ టీఎస్34 జెడ్0030 (ఎక్స్‌ప్రెస్), సర్వీస్ నంబర్ బిసికె 3, హైదరాబాద్ నుంచి బిచ్కుంద వెళ్తుండగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో బిచ్కుంద సమీపంలో రోడ్డు పక్కన ఉన్న డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది.ప్రమాద ఘటన పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఎండీ, జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలు, ప్రస్తుతం పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో బస్సు డ్రైవర్ అంజనేయులు బస్సు కింద చిక్కుకుని మృతి చెందడం తనను తీవ్రంగా కలిచివేసిందని మంత్రి పేర్కొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బస్సులో మొత్తం 13 మంది ప్రయాణికులు ఉన్నారని, వారందరూ సురక్షితంగా బయటపడ్డప్పటికీ కొంతమందికి స్వల్ప గాయాలయ్యాయని అధికారులు మంత్రికి వివరించారు. గాయపడిన ప్రయాణికులను అంబులెన్స్‌ల ద్వారా సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం, మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అవసరమైన అన్ని వైద్య సహాయ చర్యలను తక్షణమే చేపట్టాలని సూచించారు.అలాగే, ఆర్ఎం నేతృత్వంలో అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించాలని, బాధితులకు అవసరమైన అన్ని విధాలుగా అండగా నిలవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.ప్రమాదానికి దారి తీసిన పరిస్థితుల పై పూర్తి వివరాలను తెలుసుకుని, బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు.

# శిశు మందిర్‌లో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**కనువిందు చేసిన చిన్నారుల శ్రీకృష్ణ, గోపికల వేషధారణలు**

**-- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** జిల్లా కేంద్రంలోని స్థానిక శ్రీ సరస్వతీ విద్యా మందిర్ హైస్కూల్‌లో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల్లో ఆధ్యాత్మికతతో పాటు సాంస్కృతిక చైతన్యాన్ని నింపాయి. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికలు తదితర వేషధారణలతో అలరించగా, వారి వేషధారణలు, నృత్య ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో హాజరై చూపరులను విశేషంగా ఆకట్టుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. పాఠశాల ప్రాంగణమంతా చిన్నారుల సందడి, శ్రీకృష్ణ నామస్మరణతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రెడ్డిగారి హరిస్మరణ్ రెడ్డి, పూర్వ విద్యార్థి పరిషత్ తెలంగాణ అధ్యక్షులు, అలాగే అనిల్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ప్రపంచానికి జగద్గురువుగా శ్రీకృష్ణుడు మార్గదర్శనం చేశారని పేర్కొన్నారు. శ్రీకృష్ణుడి బోధనలు నేటి సమాజానికి కూడా ఎంతో విలువైనవని, ప్రతి ఒక్కరూ ధర్మబద్ధమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణుడిని ఆరాధించే వారికి మంచి ఫలితాలు లభిస్తాయని వారు తెలిపారు. మనిషి జీవితంలో చేసే మంచి పనులే చివరకు మంచి ఫలితాలను అందిస్తాయని, ప్రతి ఒక్కరూ ఇతరులకు మేలు చేసే విధంగా జీవించాలని సూచించారు. కర్మ ఎవరినీ వదిలిపెట్టదని, మనం చేసే పనులకు తగిన ఫలితాలను అనుభవించాల్సి ఉంటుందని విద్యార్థులకు వివరించారు. శ్రీకృష్ణుడి జీవితం, ఆయన బోధనలు విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.
అనంతరం విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారుల ఉత్సాహం, ఉట్టి కొట్టే కార్యక్రమం సందర్భంగా నెలకొన్న సందడి ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు పరస్పరం ఉత్సాహపరుచుకుంటూ కార్యక్రమాన్ని ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.
ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యక్షులు గంగారెడ్డి, ప్రబంధకారిణి కార్యదర్శి మల్లేష్ యాదవ్, సంచాలన సమితి అధ్యక్షులు బొడ్డు శంకర్, విద్వత్తు సమితి సభ్యులు నారా గౌడ్, ఎస్.ఎన్. చారి, సంచాలన సమితి కార్యదర్శి గోపాలకృష్ణ, సహకార్యదర్శి రాజేందర్ గౌడ్, విభాగ్ శైక్షణిక్ సంయోజక్ పక్కి శ్రీనివాస్, పాఠశాల ప్రధానాచార్యులు నల్ల నాగభూషణం, అకాడమిక్ ప్రిన్సిపల్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.
అలాగే పాఠశాల ఆచార్య బృందం, పోషకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను విజయవంతం చేశారు. పాఠశాలలో నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల్లో భక్తి భావంతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించేందుకు దోహదపడ్డాయని నిర్వాహకులు తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో కన్నుల పండువగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**అంగన్వాడీ కేంద్రాల్లో కన్నులపండువగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు**

**కృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో చిన్నారుల సందడి**

**పలు గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు.. ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు**

**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** కామారెడ్డి: శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి మండల పరిధిలోని వివిధ అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాధాన్యతను తెలియజేయడంతో పాటు వారిలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ఉద్దేశంతో అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. పలు గ్రామాల్లో జరిగిన ఈ వేడుకల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.
కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి, శబ్దిపూర్, ఇస్రోజీవాడి, గర్గుల్, రాఘవపూర్, క్యాసంపల్లి, తిమ్మక్‌పల్లి, నర్సన్నపల్లి, లింగయ్యపల్లి, శబ్దిపూర్ తండా, గూడెం, కోటాల్‌పల్లి, ఉగ్రవాయి తదితర గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలను రంగురంగుల అలంకరణలతో ముస్తాబు చేసి పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.

**కృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో చిన్నారులు**

జన్మాష్టమి సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలకు వచ్చిన చిన్నారులకు అంగన్వాడీ టీచర్లు, ఆయమ్మలు ప్రత్యేకంగా వేషధారణ చేయించారు. పలువురు చిన్నారులు శ్రీకృష్ణుడి వేషధారణలో వేణువు, నెమలి పింఛం ధరించి ఆకట్టుకోగా, మరికొందరు రాధ, గోపికలు, గోపాలకుల వేషధారణలో పాల్గొన్నారు. చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు, వారి సంప్రదాయ వేషధారణలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు కృష్ణుడి వేషధారణలో అంగన్వాడీ కేంద్రాలకు రావడంతో ఆయా కేంద్రాల్లో సందడి నెలకొంది. తమ పిల్లలను అందంగా అలంకరించి తీసుకువచ్చిన తల్లిదండ్రులు చిన్నారుల వేషధారణలను ఆసక్తిగా తిలకించారు. పలువురు తల్లిదండ్రులు తమ చిన్నారులతో ఫొటోలు తీసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.

**ఆటపాటలతో చిన్నారుల సందడి**

వేడుకల సందర్భంగా అంగన్వాడీ టీచర్లు చిన్నారులతో వివిధ రకాల ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీకృష్ణుడికి సంబంధించిన బాల్య ఘట్టాలను పిల్లలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. కృష్ణుడి బాల్య చిలిపి చేష్టలు, గోపికలతో ఆయన అనుబంధం, వేణుగానం వంటి అంశాలను చిన్నారులకు తెలియజేశారు.
చిన్నారులతో కృష్ణుడి పాటలు పాడించడం, నృత్యాలు చేయించడం, వివిధ ఆటలు ఆడించడం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో అంగన్వాడీ కేంద్రాల్లో సందడి వాతావరణం నెలకొంది. చిన్నారులు ఒకరితో ఒకరు కలిసి ఆటపాటల్లో పాల్గొంటూ ఉత్సాహంగా గడిపారు.

**పండుగల ప్రాధాన్యతను వివరించిన అంగన్వాడీ సిబ్బంది**

ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ చిన్నారులకు చిన్న వయసు నుంచే మన పండుగలు, సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. జన్మాష్టమి వంటి పండుగలను చిన్నారులతో కలిసి నిర్వహించడం ద్వారా వారికి పండుగల ప్రాముఖ్యతతో పాటు మన సంప్రదాయాలపై అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. శ్రీకృష్ణుడి జీవితంలోని మంచి సందేశాలు, సత్యం, ధర్మం, మంచితనం, స్నేహభావం వంటి విలువలను పిల్లలకు వివరించారు. పిల్లలు ఆనందంగా పాల్గొనే విధంగా కార్యక్రమాలను నిర్వహించడం వల్ల వారి సృజనాత్మకతతో పాటు సామాజికంగా కలిసిమెలిసి ఉండే గుణం పెంపొందుతుందని పేర్కొన్నారు.

**తల్లిదండ్రుల సహకారం**

అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు చిన్నారుల తల్లిదండ్రులు కూడా ఉత్సాహంగా సహకరించారు. తమ పిల్లలను కృష్ణుడు, రాధ, గోపికలు, గోపాలకుల వేషధారణలో సిద్ధం చేసి అంగన్వాడీ కేంద్రాలకు తీసుకువచ్చారు. పిల్లలు సంప్రదాయ వేషధారణలో పాల్గొనడం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.
చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి అంగన్వాడీ కేంద్రాల్లో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని తల్లిదండ్రులు పేర్కొన్నారు. పండుగలను పిల్లలతో కలిసి జరుపుకోవడం వల్ల వారు ఉత్సాహంగా ఉండటంతో పాటు సంప్రదాయాల పట్ల ఆసక్తి పెంచుకుంటారని తెలిపారు.

**పండుగ వాతావరణంలో అంగన్వాడీ కేంద్రాలు**

కామారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో ఒకేసారి జన్మాష్టమి వేడుకలు నిర్వహించడంతో ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో పండుగ వాతావరణం నెలకొంది. చిన్నారుల కృష్ణుడి వేషధారణలు, రాధ, గోపికల వేషాలు, ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల సందడితో అంగన్వాడీ కేంద్రాలు కళకళలాడాయి.
ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు, ఆయమ్మలు, చిన్నారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. చిన్నారులకు ఆనందాన్ని అందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేసేలా కార్యక్రమాలను నిర్వహించిన అంగన్వాడీ సిబ్బందిని తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందించారు.
మొత్తంగా కామారెడ్డి మండల పరిధిలోని వివిధ అంగన్వాడీ కేంద్రాల్లో జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు చిన్నారుల ఉత్సాహం, ఆటపాటలు, రంగురంగుల వేషధారణలతో కన్నులపండువగా సాగాయి.

## కస్తూర్బా పాఠశాలలో బీఎస్సీ నర్సింగ్ పోస్టు ఖాళీ

**నిజాంసాగర్: ప్రజా జ్యోతి సెప్టెంబర్ 4** నిజాంసాగర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బీఎస్సీ నర్సింగ్ పోస్టు ఖాళీగా ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ సరోజన ఒక ప్రకటనలో తెలిపారు.ఖాళీగా ఉన్న పోస్టును భర్తీ చేసేందుకు అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు.బీఎస్సీ నర్సింగ్ విద్యార్హత కలిగిన అభ్యర్థులు ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.బాలికల పాఠశాలలో విధులు నిర్వహించేందుకు ఆసక్తి ఉన్న అర్హులైన అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పోస్టుకు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, ఇతర వివరాల కోసం నిజాంసాగర్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను నేరుగా సంప్రదించాలని ఆమె కోరారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఇ. జ్యోత్స్నా దేవి ఎంపిక





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం ఎంపీపీఎస్ పోసానిపేట పాఠశాలకు చెందిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలు మరియు తెలుగు రాష్ట్ర వనరుల వ్యక్తి ఇ. జ్యోత్స్నా దేవి 2026 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. విద్యారంగంలో అందించిన వినూత్న బోధనా పద్ధతులు, అకడమిక్ ప్యానెల్ తనిఖీ బృందం (టీమ్–6) సభ్యురాలిగా ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాలు సమర్థవంతమైన అమలు, యూట్యూబ్ "జ్యోత్స్నా దేవి" ఎడ్యుకేషనల్ ఛానెల్ ద్వారా బోధన, మరియు కృత్యాల ఆధారిత ఆంగ్ల అభ్యసన కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది.ప్రత్యేక బోధన విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించడానికి ప్రాయోగిక కృత్యాలు (వంటకాల తయారీ, డిజిటల్ లెర్నింగ్) నిర్వహించడం.సామాజిక స్పృహ మట్టి గణపతుల తయారీ, విజ్ఞాన యాత్రలు, మరియు ప్రత్యేక అవసరాలు గల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించడం. క్రీడలు, మార్గదర్శకత్వం విద్యార్థులను గురుకుల పాఠశాలలు మరియు స్పోర్ట్స్ స్కూల్స్ వైపు ప్రోత్సహించి వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడం.వలన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడం పట్ల పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు మండల విద్యాశాఖ అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## గండిమాసానిపేట్ లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -4(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు గండిమాసానిపేట్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రామంలో భక్తి శ్రద్ధలతో చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో సందడి చేశారు. గ్రామస్తులందరూ కలిసి ఉట్టి కొట్టే కార్యక్రమం, కోలాటం ఆటలు ఆడుకుంటూ ఉత్సాహంగా గడిపారు. అనంతరం శ్రీకృష్ణ పటాన్ని ఊరేగింపుగా గ్రామ వీధుల గుండా తీసుకెళ్లారు. ఊరేగింపు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ అట్కారి చంద్రయ్య, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్ని కన్నయ్య అడుగులతో ఆనందాల వెల్లువ





**బిచ్కుంద సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి)** కృష్ణాష్టమి సందర్భంగా చిన్ని కన్నయ్య ముద్దు ముద్దు అడుగులేస్తూ, అంబాడుతూ ఇంటిల్లి పాదిని ఆనందంతో నింపుతున్నాడు. ఆ బుడిబుడి అడుగుల్లో అమాయకత్వం, ఆ చిరునవ్వులో దివ్యమైన కృష్ణ తేజస్సు కనిపిస్తున్నాయి. చిన్నారి కృష్ణుడి రూపంలో ప్రతి హృదయం భక్తి భావంతో పరవశిస్తోంది. వెన్నముద్దలా ముద్దొచ్చే ఆ రూపం అందరి మనసులను దోచుకుంటోంది. వేణుగానంలా మధురమైన నవ్వులతో, అల్లరి చేష్టలతో అందరికీ అపారమైన సంతోషాన్ని పంచుతున్నాడు. ఇలాంటి పవిత్రమైన కృష్ణాష్టమి రోజున శ్రీకృష్ణుని ఆశీస్సులు ప్రతి కుటుంబం పై కురవాలని, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, ఆనందం, శాంతి, సౌభాగ్యాలు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవుసుల శృతి



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** 2026 జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కామారెడ్డి జిల్లా చిన్న మల్లారెడ్డి పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఎస్‌జీటీగా విధులు నిర్వహిస్తున్న అవుసుల శృతి 2026 సంవత్సరానికి గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారి విద్యాభివృద్ధి, ప్రతిభను ప్రోత్సహించేందుకు ఆమె చేస్తున్న కృషిని గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక చేశారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యేలా బోధిస్తూ, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పాఠశాల వర్గాలు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అవుసుల శృతి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ అవార్డు తనకు మరింత బాధ్యతను పెంచిందని, విద్యార్థుల భవిష్యత్తు కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని శృతి తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు పాటిల్ అనిల్ ఎంపిక

**ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు పాటిల్ అనిల్ ఎంపిక**

**విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో విశేష సేవలు**




**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం సరంపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎస్‌జీటీగా విధులు నిర్వహిస్తున్న పాటిల్ అనిల్ 2026 సంవత్సరానికి గాను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నందుకు ఆయన సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిసింది. పాటిల్ అనిల్ ప్రభుత్వ పాఠశాలలో తన విధులను బాధ్యతగా నిర్వహిస్తూ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. పాఠ్యాంశాలను సులభమైన రీతిలో బోధిస్తూ, విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడంతో పాటు, విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఉపాధ్యాయుడిగా పాటిల్ అనిల్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని గ్రామస్థులు, తల్లిదండ్రులు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అంకితభావంతో పనిచేస్తున్న ఆయనను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. 2026 ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన పాటిల్ అనిల్‌కు పలువురు అభినందనలు తెలిపారు. ఈ అవార్డు మరింత బాధ్యతతో విద్యార్థుల అభ్యున్నతికి పనిచేసేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని వారు పేర్కొన్నారు.

# గాంధారిలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**లబనా ఐక్యత జెండా ఆవిష్కరణ**





**గాంధారి, సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని పలు లబనా తాండాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తిప్పారం తాండ, గొల్లడి తాండ, గుర్జాల్ తాండ, నేరల్ తాండ, చేద్మల్ తాండ తదితర ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లబనా ఐక్యత జెండాను ఆవిష్కరించారు. శ్రీకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని మహిళలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆటపాటలతో, భక్తి గీతాలతో శ్రీకృష్ణుడిని ఘనంగా స్వాగతించారు. ఆయా తాండాల్లో పండుగ సందడి నెలకొంది. ఈ సందర్భంగా లబనా నాయకులు మాట్లాడుతూ శ్రీకృష్ణుడి బోధనలు, భగవద్గీత సందేశం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమన్నారు. సమాజంలో ప్రేమ, సోదరభావం, ధర్మం, ఐక్యతను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. లబనా సమాజ ఐక్యతకు ప్రతీకగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. తిప్పారం తాండలో నిర్వహించిన కార్యక్రమంలో బిషన్ నాయక్, గంగారాం నాయక్, టీకారం, గోపాల్, పెంటయ్య, తాన్‌సింగ్ తదితర గ్రామ పెద్దలతో పాటు మహిళలు, యువతీ యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి

-- డీఎస్పీ విఠల్ రెడ్డి

**బాన్సువాడ , ప్రజాజ్యోతి సెప్టెంబర్ 4:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బాన్సువాడ పట్టణం, మండల పరిధిలో ఏర్పాటు చేయనున్న వినాయక మండపాల వద్ద ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని డీఎస్పీ విఠల్ రెడ్డి సూచించారు. పండుగ సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బాన్సువాడ పట్టణ సీఐ అధ్యక్షతన శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వినాయక మండపాల నిర్వాహకులు, వివిధ మతాల పెద్దలు, పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పండుగ నిర్వహణ, మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాలపై పోలీస్ శాఖ తీసుకోవాల్సిన చర్యలు, నిర్వాహకులు పాటించాల్సిన నిబంధనలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా డీఎస్పీ విఠల్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, పరస్పర గౌరవంతో, సోదరభావంతో నిర్వహించాలని అన్నారు. మండపాల ఏర్పాటుకు ముందుగా సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు తీసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ సూచించిన నిబంధనలను నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత సమయాలను అతిక్రమించకుండా ఉత్సవాలు నిర్వహించాలని తెలిపారు.

**నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి**

వినాయక మండపాల వద్ద విద్యుత్ భద్రత, ట్రాఫిక్ సమస్యలు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధ్వని కాలుష్య నిబంధనలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, అనుమతులు లేకుండా మండపాలు ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా పోలీస్ శాఖ సూచనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.




**సోషల్ మీడియాలో వదంతులకు దూరంగా ఉండాలి**

పండుగ సందర్భంగా సోషల్ మీడియాలో వచ్చే అవాస్తవాలు, రెచ్చగొట్టే పోస్టులు, వదంతులను ప్రజలు నమ్మవద్దని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎలాంటి నిర్ధారణ లేని సమాచారాన్ని ఇతరులకు పంపడం, సోషల్ మీడియాలో ప్రచారం చేయడం ద్వారా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

**యువత బాధ్యతగా వ్యవహరించాలి**

వినాయక చవితి ఉత్సవాల్లో యువత కీలక పాత్ర పోషించాలని, అయితే అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డీఎస్పీ సూచించారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి గొడవలు, ఘర్షణలు, అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించినా, ఏదైనా సమస్య తలెత్తినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. వినాయక చవితి ఉత్సవాలు భక్తి, భద్రత, సామరస్యానికి ప్రతీకగా నిలవాలని పోలీస్ శాఖ ఆకాంక్షించింది. అన్ని వర్గాల ప్రజలు ఐకమత్యంతో, పరస్పర గౌరవంతో పండుగను ఘనంగా నిర్వహించి బాన్సువాడ పట్టణానికి ఉన్న మంచి ప్రతిష్ఠను మరింత పెంచాలని డీఎస్పీ కోరారు. సమావేశంలో పాల్గొన్న వివిధ కమ్యూనిటీల పెద్దలు, వినాయక మండపాల నిర్వాహకులు మాట్లాడుతూ ఉత్సవాలను పూర్తిగా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖకు తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పండుగ సందర్భంగా పోలీస్ శాఖ సూచించిన నిబంధనలను పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు.

# చద్మల్ తాండలో ఘనంగా శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ

**ముఖ్య అతిథి డా,(ప్రముఖ శాస్త్రవేత్త )పైడి ఎల్లారెడ్డి**






**గాంధారి, సెప్టెంబరు 4 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని చద్మల్ తాండలో ఛత్రపతి శివాజీ మహారాజ్ భవ్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ధైర్యసాహసాలు, ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలిచిన శివాజీ మహారాజ్ స్ఫూర్తిని యువతలో నింపే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ శాస్త్రవేత్త, విగ్రహదాత డా. పైడి ఎల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నేరెళ్ల ఆంజనేయులు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో వక్తలు అనసూయ రెడ్డి, అంబీర్ మనోహర్‌రావు మాట్లాడుతూ.. ధర్మం కోసం పోరాడిన శివాజీ మహారాజ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాంధారి మండల బీజేపీ అధ్యక్షుడు మధుసూదన్‌రావు, హిందూ రాష్ట్ర సేన ప్రతినిధులు, చేద్మల్ హిందూ సేన యువకులు, చద్మల్ తాండ గ్రామ పెద్దలు, యువకులు, హిందూ బంధువులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 'జై భవాని.. జై శివాజీ.. హర హర మహాదేవ్' నినాదాలతో తాండ మార్మోగింది.

# మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఆర్. మారుతి

**గర్గుల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల 2026 జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం**



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మండల బెస్ట్ ఉపధ్యాయుడిగా సేవలందిస్తున్న ఆర్. మారుతి 2026 సంవత్సరానికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడం పట్ల గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎస్‌జీటీగా విద్యారంగంలో అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ఆయనకు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం దక్కింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, విద్యార్థులలో విద్యపై ఆసక్తిని పెంపొందించేందుకు ఆర్. మారుతి చేస్తున్న కృషి ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు. పాఠశాలలో విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థుల హాజరు, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న , ఎస్‌జీటీలు తదితర ఉపాధ్యాయుల నుంచి 2026 జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులను జిల్లా విద్యాశాఖ ఆహ్వానించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గర్గుల్ ప్రభుత్వ పాఠశాల ఉపధ్యాయుడు ఆర్. మారుతి ఎంపిక కావడం పాఠశాలకు, గర్గుల్ గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఆర్. మారుతికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు. ఆయన సేవలకు గుర్తింపుగా లభించిన ఈ పురస్కారం ఇతర ఉపాధ్యాయులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

# ఎక్కకుంట తాండ విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ



**గాంధారి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి )** గాంధారి మండలం లోని ఎక్కకుంట తండా ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, వార్డు మెంబర్ మేల్దే లక్ష్మన్ మాట్లాడుతూ.. యూనిఫారాలు విద్యార్థుల్లో సమానత్వ భావనను పెంపొందించడంతో పాటు పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తాయన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు కష్టపడి చదవాలని సూచించారు. కార్యక్రమంలో సీసీ రమేష్, ఉపాధ్యాయులు మదన్, రమేష్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను వినియోగించుకోగలరు

**బిచ్కుంద సెప్టెంబర్ 04( ప్రజాజ్యోతి )** మద్నూర్ తహసీల్దార్ ఎం.డి. ముజీబ్ పిలుపు

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా మద్నూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను ఏర్పాటు చేసినట్లు అసిస్టెంట్ ఎన్నికల నమోదు అధికారి, తహసీల్దార్ ఎం.డి. ముజీబ్ శుక్రవారం తెలిపారు. సెప్టెంబర్ 5, 6, 12, 13 తేదీల్లో గ్రామ పంచాయతీలు, పోలింగ్ కేంద్రాల వద్ద శిబిరాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన యువత, ఓటరు జాబితాలో పేర్లు లేనివారు, చిరునామా మారినవారు, పేర్లలో తప్పులు ఉన్నవారు ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. ఆధార్ కార్డు, ఫోటో, చిరునామా రుజువులతో రావాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు.

# మహిళ మేడపై బంగారం గొలుసు చోరీ

**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -4(ప్రజా జ్యోతి )** మహిళ మేడపై బంగారం గొలుసు చోరీ చేసిన ఘటన శుక్రవారం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎల్లారెడ్డి ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి మండలం తిమ్మారెడ్డి గ్రామ శివారులో తిమ్మారెడ్డి గ్రామ స్టేజీ సమీపంలోని రామలింగం బావి వద్ద నుంచి కళ్యాణి గ్రామానికి నడుచుకుంటూ వెళ్తున్న కళ్యాణి గ్రామానికి చెందిన సరోజ అనే మహిళ మెడలో ఉన్న సుమారు రెండు తులాల బంగారం గొలుసును గుర్తుతెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంపై వచ్చి లాక్కొని పరారయ్యాడు. ఈ ఘటనపై బాధితురాలు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ రాజు తెలిపారు.

# వినూత్నంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**గాంధారి, సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని నేరల్ తాండ,సిద్దాపూర్ తాండ, కొండాపూర్ తాండ తో పాటు పలు లబానా తాండల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. లబానా సంప్రదాయ పద్ధతిలో పవిత్ర మట్టితో శ్రీకృష్ణుడి ప్రతిమలను స్వయంగా తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, పురుషులు సంప్రదాయ దుస్తులు ధరించి భజనలు, భక్తిగీతాలతో సందడి చేశారు. కృష్ణాష్టమి సందర్భంగా పలువురు ఉపవాస దీక్ష చేపట్టి రాత్రి పూజల అనంతరం 'మాళ్‌పూరీ'ని నైవేద్యంగా సమర్పించి దీక్ష విరమించారు. నంగర వాయిద్యాలు, సంప్రదాయ నృత్యాలతో తాండల్లో పండుగ వాతావరణం నెలకొంది. మరుసటి రోజు పూజించిన మట్టి ప్రతిమలను చెరువుల్లో నిమజ్జనం చేయనున్నట్లు లబానా నాయకులు తెలిపారు.




## సంక్రాంతి రేసులో 'కాకా'.. హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్!


లటాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద మరోసారి రికార్డులను తిరగరాసేందుకు మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ (కె.ఎస్. రవీంద్ర) మరో అడుగు ముందుకు వేస్తున్నారు. వీరిద్దరి కలయికలో ఇప్పటికే వచ్చిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'వాల్తేరు వీరయ్య' సంచలన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ క్రేజీ కాంబోలో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కాకా' సినిమాకు సంబంధించిన కీలకమైన షూటింగ్ అప్‌డేట్‌ను చిత్రబృందం వెల్లడించింది. ఈ భారీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన తదుపరి కీలక షెడ్యూల్ సెప్టెంబర్ 7వ తేదీ నుంచి హైదరాబాద్ వేదికగా ప్రారంభం కానుంది. ఈ తాజా షెడ్యూల్‌లో సినిమాలోని కొన్ని ముఖ్యమైన సన్నివేశాలతో పాటు హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లను తెరకెక్కించడానికి దర్శకుడు బాబీ ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాత వెంకట్ నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో, ఎక్కడా రాజీ పడకుండా నిర్మిస్తున్నారు. నిర్మాణానంతర కార్యక్రమాలు మరియు షూటింగ్‌ను శరవేగంగా పూర్తి చేస్తున్న మేకర్స్, ఈ సినిమాను 2027 సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి కొత్త లుక్‌లో కనిపించబోతున్న ఈ చిత్రంలో ఆయనతో పాటు నటి అనస్వర రాజన్, నివేతా పేతురాజ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## సూర్య 50వ సినిమా అదేనా..

### 'రోలెక్స్'పై హీరో క్లారిటీ, లోకేష్ కనగరాజ్ చేతికి కీలక బాధ్యత!

తమిళ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ జోష్‌లో ఉన్నారు. కథల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ, కమర్షియల్ సినిమాలతో పాటు కంటెంట్ ఓరియెంటెడ్ మూవీస్‌తోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఆయన.. ప్రస్తుతం భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఇటీవల 'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్ సన్స్' వంటి సినిమాలతో సక్సెస్ అందుకున్న సూర్య.. తన నెక్స్ట్ సినిమాల విషయంలో మరింత జాగ్రత్తగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే వీటన్నింటికంటే ఇప్పుడు సినీ అభిమానుల దృష్టి సూర్య కెరీర్‌లో ఎంతో ప్రత్యేకమైన 50వ సినిమాపైనే ఉంది. ముఖ్యంగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'విక్రమ్' సినిమాలో పరిచయం చేసిన పవర్‌ఫుల్ క్యారెక్టర్ రోలెక్స్‌ను హీరోగా పెట్టి ఓ పూర్తి స్థాయి సినిమా తెరకెక్కనుందనే ప్రచారం ఎప్పటి నుంచో కొనసాగుతోంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై సూర్య స్వయంగా చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. కమల్ హాసన్ హీరోగా లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన 'విక్రమ్' సినిమాలో సూర్య కొద్దిసేపు మాత్రమే కనిపించారు. అయితే చివర్లో డ్రగ్ లార్డ్ రోలెక్స్‌గా ఆయన ఇచ్చిన ఎంట్రీ మాత్రం సినిమాకే హైలైట్‌గా నిలిచింది.భయంకరమైన లుక్, ఇంటెన్స్ బాడీ లాంగ్వేజ్, క్రూరమైన నటనతో సూర్య పోషించిన రోలెక్స్ క్యారెక్టర్ ప్రేక్షకులపై బలమైన ముద్ర వేసింది. సినిమా పూర్తయిన తర్వాత కూడా రోలెక్స్ పాత్రపై చర్చ కొనసాగింది. ఈ పాత్రను ఆధారంగా చేసుకుని పూర్తి స్థాయి సినిమా రావాలని అప్పటి నుంచే అభిమానులు కోరుతున్నారు. లోకేష్ కనగరాజ్ క్రియేట్ చేసిన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌లో రోలెక్స్ పాత్రకు ఉన్న ప్రాధాన్యత కూడా ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలను మరింత పెంచింది. తాజాగా సూర్య ఈ ప్రాజెక్ట్ గురించి మాట్లాడుతూ.. లోకేష్ కనగరాజ్ ప్రస్తుతం 'రోలెక్స్' కథకు సంబంధించిన పూర్తి స్క్రిప్ట్‌ను సిద్ధం చేసే పనిలో ఉన్నారని వెల్లడించినట్లు సమాచారం.దీంతో ఇంతకాలం కేవలం ప్రచారంగా వినిపించిన 'రోలెక్స్' ప్రాజెక్ట్‌పై ఇప్పుడు మరోసారి భారీ చర్చ మొదలైంది. లోకేష్ పూర్తి స్థాయి స్క్రిప్ట్ సిద్ధం చేసి సూర్యకు వినిపించిన తర్వాతే ఈ సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందనే విషయంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.సూర్య కెరీర్‌లో 50వ సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌ను అభిమానులు ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. అందులోనూ 'విక్రమ్'లో రోలెక్స్‌గా సూర్యకు వచ్చిన క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుంటే.. అదే పాత్రతో పూర్తి సినిమా వస్తే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.అయితే సూర్య 50వ సినిమా 'రోలెక్స్'గానే ఉంటుందని ఇప్పటివరకు అధికారికంగా ప్రకటించలేదు. సూర్య స్వయంగా చెప్పిన వివరాల ప్రకారం లోకేష్ ఈ కథను సిద్ధం చేస్తున్నారన్న విషయం మాత్రం ప్రాజెక్ట్‌పై ఆసక్తిని మరింత పెంచుతోంది.





## కృష్ణాష్టమి కానుకగా 'కృష్ణంభజే' ఫస్ట్ లుక్ విడుదల.. మార్కండేయుడిగా నటుడు బ్రహ్మాజీ!

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో భక్తి, ఆధ్యాత్మిక భావాలతో తెరకెక్కుతున్న వైవిధ్యభరితమైన చిత్రం 'కృష్ణంభజే'. జయశ్రీ మీడియా సమర్పణలో కలాల్ శ్రీనివాస్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు నాగరాజ్ కొట్టే దర్శకత్వం వహిస్తున్నారు. పౌరాణిక మరియు భక్తిరస అంశాల సమాహారంగా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రానికి సంబంధించి తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ సినీ వర్గాల్లో, ప్రేక్షకులలో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ సీనియర్ నటుడు బ్రహ్మాజీ ఈ సినిమా తొలి లుక్‌ను సోషల్ మీడియా వేదికగా అధికారికంగా విడుదల చేశారు. ఈ చిత్రంలో నటుడు బ్రహ్మాజీ అత్యంత ప్రాధాన్యత కలిగిన మార్కండేయ పాత్రలో కనిపించనున్నారు. విడుదలైన పోస్టర్‌లో ఆయన అచ్చమైన సంప్రదాయ ఆధ్యాత్మిక రూపంలో దర్శనమివ్వడం విశేషం. ఒంటిపై కాషాయ వస్త్రాలు, మెడలో రుద్రాక్ష మాలలు, నుదుటిపై విభూతి రేఖలు ధరించి, చేతిలో ఆయుధంతో ఆయన కనిపించిన తీరు భక్తికి, తపస్సుకు ప్రతీకలా నిలుస్తోంది. ఎప్పుడూ విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించే బ్రహ్మాజీ, ఈ పౌరాణిక భక్తిరస చిత్రంలో పూర్తిగా భిన్నమైన గెటప్‌లో కనిపిస్తుండటంతో ఈ లుక్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రంలో కథాబలంతో పాటు ఆకట్టుకునే ప్రత్యేక సన్నివేశాలకు పెద్దపీట వేసినట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. దర్శకుడు నాగరాజ్ కొట్టే అందించిన బలమైన కథ, కథనాలతో పాటు మాటల రచయితగా వ్యవహరిస్తున్న రచ్చ రవి సంభాషణలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ సినిమాలో ప్రదీష్ హీరోగా నటిస్తుండగా, వంగమయి పటేల్ కథానాయికగా అలరించనున్నారు. వీరితో పాటు మురళీ గౌడ్, రచ్చ రవి, అభయ్ బెతిగంటి, గౌతమ్ రాజు, దయానంద్ రెడ్డి, యాదమ్మ రాజు వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు. సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే, ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ బాధ్యతలను రాము సి.ఎం మరియు సూర్య మీసాల సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. మంథెన త్రినాథ్, సత్య సొమేష్ అందిస్తున్న సంగీతం సినిమాలోని సన్నివేశాలకు ప్రాణం పోయనుందని సమాచారం. ఎడిటర్‌గా జి. రాకేష్ గౌడ్, కొరియోగ్రాఫర్లుగా ఏ.ఆర్. బాబు మరియు బాలకృష్ణ, ఫైట్ మాస్టర్‌గా రవితేజ పని చేస్తున్నారు. శ్రీరాం గుప్త సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి పబ్లిసిటీ డిజైనర్‌గా వివరెడ్డి, పీఆర్‌ఓగా అశోక్ దయ్యాల వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో, త్వరలోనే టీజర్‌తో పాటు ఇతర ప్రచార చిత్రాలను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## హీరోయిన్ల వివాదంపై తాప్సీ షాకింగ్ కామెంట్స్..

### ప్రేక్షకులనే నిందిస్తూ మేకర్స్ తప్పించుకుంటున్నారా?

సినిమాల్లో హీరోయిన్లను చూపించే విధానం మరోసారి తీవ్ర చర్చకు దారితీసింది. ముఖ్యంగా భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన రామ్ చరణ్ 'పెద్ది' , కన్నడ స్టార్ హీరో యష్ నటించిన 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' చిత్రాల్లో మహిళా పాత్రలను ప్రెజెంట్ చేసిన తీరుపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. హీరోయిన్ల పాత్రలు, వారి లుక్, దుస్తులు, కెమెరా యాంగిల్స్ విషయంలో గ్లామర్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారనే అభిప్రాయాలు నెటిజన్ల నుంచి వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా హీరోయిన్ తాప్సీ పన్ను చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. తన తాజా చిత్రం 'గాంధారి' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన తాప్సీ.. సినిమా పరిశ్రమలో 'డిమాండ్ అండ్ సప్లై' విధానం, సోషల్ మీడియా విమర్శలు, ప్రేక్షకుల అభిరుచులపై కీలక వ్యాఖ్యలు చేసింది. సినిమాల్లో హీరోయిన్లను గ్లామర్‌గా చూపించడంపై సోషల్ మీడియాలో వచ్చే విమర్శల గురించి తాప్సీని ప్రశ్నించగా.. డిజిటల్ ప్రపంచానికి, గ్రౌండ్ లెవల్‌లో ఉన్న ప్రేక్షకుల అభిప్రాయాలకు చాలా తేడా ఉంటుందని ఆమె చెప్పింది. ముఖ్యంగా మాస్ సినిమాల విషయంలో సోషల్ మీడియాలో వచ్చే విమర్శలు సినిమాలపై పెద్దగా ప్రభావం చూపకపోవచ్చని తాప్సీ అభిప్రాయపడింది. నెట్‌లో ఎంత చర్చ జరిగినా.. అదే గ్లామర్ ఫొటోలను జూమ్ చేసి, వివిధ యాంగిల్స్‌లో వీడియోలు తయారు చేసి వైరల్ చేసే వాళ్లు కూడా సోషల్ మీడియాలోనే ఉన్నారని ఆమె పేర్కొంది. అంటే ఒకవైపు అదే కంటెంట్‌ను విమర్శిస్తూ.. మరోవైపు దానికి సంబంధించిన వీడియోలు, ఫొటోలను వైరల్ చేయడం కూడా జరుగుతోందని తాప్సీ చెప్పుకొచ్చింది. దీనిని బట్టి అలాంటి కంటెంట్‌కు సోషల్ మీడియాలో కొంత మేర ఆదరణ ఉందనే విషయాన్ని పూర్తిగా కొట్టిపారేయలేమని ఆమె అభిప్రాయపడింది. సినిమా పరిశ్రమలో ఇలాంటి పరిస్థితులు ఎందుకు వస్తున్నాయన్న దానిపై తాప్సీ తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించింది. ఇండస్ట్రీలో కూడా డిమాండ్ అండ్ సప్లై సూత్రమే పనిచేస్తుందని ఆమె చెప్పింది. ప్రేక్షకులు ఇలాంటి కంటెంట్‌ను కోరుకుంటున్నారని, దాని ద్వారా సినిమాలకు డబ్బులు వస్తాయని నిర్మాతలు, దర్శకులు భావించినప్పుడు అదే తరహా సినిమాలు, సన్నివేశాలు తెరకెక్కుతాయని తాప్సీ పేర్కొంది. అలా క్రమంగా సినిమా కథ, కళ, నటన వంటి అంశాలు వెనక్కి వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని ఆమె అభిప్రాయపడింది. కరోనా మహమ్మారికి ముందు సినీ పరిశ్రమ మంచి మార్పు దిశగా పయనించిందని తాప్సీ చెప్పింది. అయితే ప్రస్తుతం మళ్లీ కొన్ని పాత పద్ధతులు తిరిగి వస్తున్నాయని ఆమె అభిప్రాయపడింది. సినిమా ఆశించిన స్థాయిలో లేకపోతే దానికి ప్రేక్షకుల అభిరుచులను కారణంగా చూపుతూ మేకర్స్ తప్పించుకునే పరిస్థితి ఉందని తాప్సీ వ్యాఖ్యానించింది. నటీనటులు పరిశ్రమలో మార్పు కోసం ఎంత ప్రయత్నించినా.. ప్రేక్షకుల నుంచి మద్దతు లేకపోతే ఆ పోరాటంలో విజయం సాధించడం కష్టమని ఆమె చెప్పుకొచ్చింది.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967